Happy Work Anniversary. 1st Year

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 2 ఫిబ్రవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-


# సంక్షేమానికే పెద్దపీట



## మధ్యతరగతి వర్గానికి భారీ ఊరటనిస్తుంది

కేంద్ర బడ్జెట్‌లో 12 లక్షల రూపాయల్లోపు వార్షిక ఆదాయస్తులకు ఆదాయపు పన్ను మినహాయింపు ఇవ్వడం మధ్యతరగతి వర్గానికి భారీ ఊరటనిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 2025-26ఆర్థిక సంవత్సరం కోసం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్, ప్రజల బడ్జెట్, సంస్కరణల బడ్జెట్ అని మోదీ వ్యాఖ్యానించారు. ప్రతీ భారతీయుడి కలలను నెరవేర్చే ఈ పద్దు.. 140 కోట్లమంది ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తోందన్నారు. ప్రతీసారి బడ్జెట్ ప్రభుత్వ కోషాగారాన్ని నింపడంపై దృష్టిసారిస్తే.. ఈసారి పద్దు మాత్రం ప్రజల జేబులను నింపడానికి, తద్వారా వారి పొదుపును పెంచడానికి ఉద్దేశించిందని మోదీ వివరించారు.

## పేదలు, యువత, అన్నదాతలే టార్గెట్
## రూ. 50,65,345 కోట్లలో కేంద్ర బడ్జెట్

పేదలు, యువత, రైతులు, మహిళల పురోభివృద్ధే లక్ష్యంగా కేంద్రం 2025-26 బడ్జెట్‌ను పార్లమెంటు ముందు ఉంచింది. వికసిత్ భారత్ దిశగా సంస్కరణలు కొనసాగిస్తామని చెబుతూనే సంక్షేమానికి పెద్దపీట వేసింది. ఎవరూ ఊహించని విధంగా చరిత్రలో తొలిసారి వేతన జీవులకు 12 లక్షల వరకూ ఆదాయ పన్ను మినహాయింపులు కల్పించింది. మొత్తం రూ.50,65,345 కోట్లతో నూతన బడ్జెట్‌ను ప్రతిపాదించింది.

- ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు గుడ్‌న్యూస్
- కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షల వరకు పన్ను సున్నా
- వృద్ధులకు వడ్డీపై టీసీఎస్ ఊరట
- 36 ఔషధాలకు బేసిక్ కస్టమ్స్ డ్యూటీ తొలగింపు
- బీమా రంగంలో ఎఫ్‌డీఐ 100 శాతానికి పెంపు
- వచ్చే వారం ఇన్‌కమ్ ట్యాక్స్ బిల్లు
- గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా
- కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితి రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంపు

- వ్యవసాయ రంగానికి అన్ని రకాలుగా అండగా ఉంటున్నాం
- విత్తనం నుంచి మార్కెట్ వరకు అన్నిరకాల మార్పులకు శ్రీకారం చుట్టాం
- పెట్టుబడిసాయం, రుణాలు, కొత్త వంగడాల సృష్టి.. ఇలా అనేక రకాలుగా రైతుకు మద్దతు ఇస్తున్నాం
- చిన్న, సన్నకారు రైతులకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాన్ని మరింత మెరుగుపరిచాం

2





## బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ వేసినట్టుంది

- ప్రస్తుతం ప్రపంచమంతా అస్థిరత నెలకొని ఉంది
- ఇలాంటి సమయంలో దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుకోవాల్సిన అవసరం ఉన్నది
- కానీ ప్రభుత్వం దివాళా కోరు ఆలోచనలు చేస్తున్నది
- కేంద్ర బడ్జెట్‌పై రాహుల్‌గాంధీ విమర్శ

# కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రంకు అన్యాయం

- కమాండ్ కంట్రోల్ రూంలో రేవంత్ రెడ్డి కీలక భేటీ
- భేటీలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి, మంత్రులు, ఆర్థిక శాఖ అధికారులు
- కేంద్ర ప్రభుత్వాన్ని అడిగిందేమిటి? ఇచ్చిందేమిటంటూ ముఖ్యమంత్రి అసంతృప్తి
- బడ్జెట్‌పై శ్రీధర్ బాబు అసహనం



హైదరాబాద్

కేంద్ర బడ్జెట్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మేం ఏం అడిగాం... మీరు ఇచ్చింది ఏమిటని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని పేర్కొంటూ, ఈ అంశంపై చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ఆర్థిక శాఖ అధికారులు సమావేశమయ్యారు. హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారని సమాచారం. రాష్ట్రంలో అనుసరించాల్సిన ఆర్థికపరమైన విధానాలు, పథకాల - మిగతా3లో

# దేశ గతినే మార్చే అద్భుతమైన బడ్జెట్

- పేద, మధ్య తరగతి, యువత, రైతు సంక్షేమ బడ్జెట్
- రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు విప్లవాత్మకం
- తెలంగాణసహా దేశంలోని ఒక్కో ఉద్యోగికి రూ.80 వేల వరకు ఆదా
- ఇది సంక్షేమ బడ్జెట్-ప్రజల పెన్నిధి నరేంద్రమోదీ
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



న్యూఢిల్లీ

కేంద్ర బడ్జెట్ అద్భుతంగా ఉంది. పేద, మధ్యతరగతి, రైతులు, చిరు వ్యాపారుల, యువ పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన బడ్జెట్ ఇదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.. మధ్యతరగతి ఉద్యోగుల, వ్యాపారులకు ఈ బడ్జెట్ ఓ వరం. ఉద్యోగులకు రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇవ్వడం విప్లవాత్మక చర్య. గత 75 ఏళ్లలో మధ్య తరగతి ప్రజల కోసం ఇంత అనుకూలమైన బడ్జెట్ ఎన్నడూ రాలేదు. అట్లాగే ఇది సంస్కరణల బడ్జెట్. 2027నాటికి అమెరికా, చైనా తరువాత భారత్ ను మూడో ఆర్థిక వ్యవస్థగా అవతరించే ఆ - మిగతా3లో



## అందర్నీ కలుపుకొని వెళ్లే బడ్జెట్

- నిర్మలమ్మపై కేంద్ర మంత్రులు, సీఎంల ప్రశంస
- మోదీ ప్రభుత్వ విజన్‌కు బ్లూప్రింట్: అమిత్‌షా
- స్వయంసమృద్ధి భారత్‌కు చేయూత: శివరాజ్
- ఇన్నొవేషన్, ఇన్‌క్లూజన్: గడ్కరి
- అభివృద్ధి భారత్ దిశగా: రాజ్‌నాథ్ సింగ్

## జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మెట్ పల్లి డిఎస్పీ ఎ. రాములు ల ప్రత్యేక చొరవతో కుంభమేళా లో తప్పిపోయిన మహిళల ఆచూకీ లభ్యం

షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి ఫిబ్రవరి 01




ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాలో పాల్గొనడానికి జగిత్యాల జిల్లాకు చెందిన 11 మంది మహిళలు ఈ నెల 27 న ఒక ప్రైవేట్ ట్రావెల్ బస్సులో బయలుదేరారు. 29 వ తేదీ సాయంత్రం వారు ప్రయాగ్ రాజ్ లోని సంఘం ఘాట్ వద్దకు చేరుకున్నారు. అక్కడ గంగా నదిలో పుణ్యస్నానం చేయడానికి రెండు గ్రూపులుగా విడిపోయి వెళ్లారు. ఈ క్రమంలో మెట్ పల్లి డిఎస్పీ ఆఫీస్ లో పనిచేస్తున్న కానిస్టేబుల్ ఏ. మహేష్ తల్లి ఏనుగుల బుచ్చవ్వ, మరో ముగ్గురు మహిళలు బెల్లపు సత్తవ్వ, వీర్ల నరసవ్వ, ఆది రాజవ్వ జనసందోహం లో తప్పిపోయారు. ఈ విషయాన్ని మెట్ పల్లి డిఎస్పీ ఏ. రాములు వెంటనే జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లగా ఎస్పీ వెంటనే స్పందించి, ప్రత్యేక చొరవ తీసుకొని ప్రయాగ్ రాజ్ లో పనిచేసే తన బ్యాచ్ మేట్ మరియు పోలీస్ సిబ్బందిని అప్రమత్తం చేశారు. వారి సహాయంతో తప్పి పోయిన నలుగురు మహిళలను సురక్షితంగా గుర్తించి రక్షించారు. శనివారం ఉదయం వారిని జగిత్యాలకు తీసుకురావడం జరిగింది. ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకొని తప్పిపోయిన మహిళలను సురక్షితంగా తీసుకురావడంలో కృషి చేసిన జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ , మెట్ పల్లి డిఎస్పీ ఏ. రాములు తప్పిపోయిన వారి కుటుంబాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

## మళ్లీ భారీగా ఎన్‌కౌంటర్

- 8 మంది మావోయిస్టులు హతం
- ఈ సంఖ్య మరింత పెరిగవచ్చని భద్రతా దళాలు స్పష్టం
- ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఏరివేతకు భద్రత దళాలు ప్రత్యేక కార్యాచరణ



# దేశమంటే కొన్ని రాష్ట్రాలేనా..



- కేంద్ర బడ్జెట్‌పై ఆర్థిక శాఖ మాజీమంత్రి హరీష్ రావు
- 2025-26 బడ్జెట్ తన రాజకీయ అవసరాలే ఉపయోగించుకున్నది తప్ప
- దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్లు లేదు
- కేంద్ర ప్రభుత్వం పదే పదే వల్లెవేస్తున్న వికసిత్ భారత్ ఇలాంటి వైఖరితో సాధ్యమవుతుందా అని పునర్ సమీక్షించుకోవాలని కోరుతున్నా

హైదరాబాద్

కేంద్ర బడ్జెట్‌పై ఆర్థిక శాఖ మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు గుప్పించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. 2025-26 బడ్జెట్ తన రాజకీయ అవసరాలే ఉపయోగించుకున్నది తప్ప, దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్లు లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం పదే పదే వల్లెవేస్తున్న వికసిత్ భారత్ ఇలాంటి వైఖరితో సాధ్యమవుతుందా అని పునర్ సమీక్షించుకోవాలని కోరుతున్నామని అన్నారు. - మిగతా3లో

# సంక్షేమానికే పెద్దపీట

**న్యూఢిల్లీ :** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ మొత్తంగా రూ. 50,65,345 కోట్ల కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. మొత్తం రెవెన్యూ వసూళ్లను రూ. 34,20,409 కోట్లుగా అంచనా వేశారు. మూలధన వసూళ్లలో రూ. 16,44,936 కోట్లుగా ఉండబోతున్నట్లు తెలిపారు. 2025-26 బడ్జెట్‌లో అత్యధికంగా రక్షణ రంగానికి నిధులు కేటాయించారు. ఆ తర్వాత గ్రామీణాభివృద్ధికి నిధులు కేటాయించారు. శాస్త్ర, సాంకేతిక రంగానికి రూ. 55 వేల కోట్లు కేటాయించినట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు.

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశ పెట్టడం ఇది 8వ సారి. తద్వారా ఎక్కువసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన మహిళా మంత్రిగా అరుదైన ఘనత సాధించారు. 'ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించిన అభివృద్ధి చర్యలు పది విస్తృత రంగాల్లో ఉన్నాయి. పేదలు, యువత, అన్నదాత, మహిళలపై దృష్టిపెట్టినట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. 'వ్యవసాయ అభివృద్ధి, దిగుబడి పెంపు, గ్రామాల్లో నిర్మాణాత్మక అభివృద్ధి, సమగ్రాభివృద్ధి పథంలోకి అందరినీ కలుపుకుని వెళ్లడం, మేకిన్ ఇండియాలో భాగంగా ఉత్పత్తి పెంపు, ఎమ్ఎస్ఎమ్ఇలకు మద్దతు, ఉద్యోగాలు కల్పించే అభివృద్ధి, ప్రజా ఆర్థిక వ్యవస్థ, ఆవిష్కరణల రంగంలో పెట్టుబడులు, ఇంధన సరఫరా పరిరక్షణ, ఎగుమతులకు ప్రోత్సాహం, ఆవిష్కరణలు పెంచి పోషించడం ఇందులో భాగం. ఈ అభివృద్ధి యాత్రలో వ్యవసాయం, ఎమ్ఎస్ఎమ్ఈ, పెట్టుబడులు, ఎగుమతులు మన శక్తివంతమైన ఇంజన్లు' అని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు.

**బడ్జెట్ 2025 సమగ్ర స్వరూపం**

రెవెన్యూ వసూళ్లు రూ. 34,20,409 కోట్లు
పన్ను వసూళ్లు రూ. 28,37,409 కోట్లు
పన్నేతర వసూళ్లు రూ. 5,83,000 కోట్లు
మూలధనం వసూళ్లు రూ. 16,44,936 కోట్లు
రుణాల రికవరీ రూ. 29 వేల కోట్లు
ఇతర వసూళ్లు రూ. 47 వేల కోట్లు
అప్పులు, ఇతర వసూళ్లు రూ. 15,68,936 కోట్లు




మొత్తం ఆదాయం రూ. 50,65,345 కోట్లు
మొత్తం వ్యయం రూ. 50,65,345 కోట్లు
రెవెన్యూ ఖాతా రూ. 39,44,255 కోట్లు
వడ్డీ చెల్లింపులు రూ. 12,76,338 కోట్లు
మూలధన ఆస్తుల కోసం కేటాయించిన గ్రాంట్లు రూ. 4,27,192 కోట్లు
మూలధన ఖాతా రూ. 11,21,090 కోట్లు
వాస్తవ మూలధన వ్యయం రూ. 15,48,282 కోట్లు
రెవెన్యూ లోటు రూ. 5,23,846 కోట్లు
నికర రెవెన్యూ లోటు రూ. 96,654 కోట్లు
ద్రవ్య లోటు రూ. 15,68,936 కోట్లు
ప్రాథమిక లోటు రూ. 2,92,598 కోట్లు


**బడ్జెట్ కేటాయింపులు ఇలా..**

రక్షణ రంగం %-% రూ. 4,91,732 కోట్లు
గ్రామీణాభివృద్ధి %-% రూ. 2,66,817 కోట్లు
హెూం శాఖ %-% రూ. 2,33,211 కోట్లు
వ్యవసాయ, అనుబంధ రంగాలు %-% రూ. 1,71,437 కోట్లు
విద్యారంగం %-% రూ. 1,28,650 కోట్లు
ఆరోగ్య రంగం %-% రూ. 98,311 కోట్లు
పట్టణాభివృద్ధి రూ. 96,777 కోట్లు
ఐటీ, టెలికాం %-% రూ. 95,298 కోట్లు
ఇంధన రంగం %-% రూ. 81,174 కోట్లు
వాణిజ్యం, పారిశ్రామిక రంగాలు %-% రూ. 65,553 కోట్లు
సామాజిక, సంక్షేమ రంగం %-% రూ. 60,052 కోట్లు
శాస్త్ర, సాంకేతిక రంగం %-% రూ. 55,679 కోట్లు

# అందర్నీ కలుపుకొని వెళ్లే బడ్జెట్

**న్యూఢిల్లీ:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ 2025పై పలువురు కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు ప్రశంసలు కురిపించారు. ఇది విజనరీ బడ్జెట్ అని, అందర్నీ కలుపుకొని వెళ్లే బడ్జెట్ అని అభివర్ణించారు. వరుసగా ఎనిమిదో సారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్‌కు కేంద్ర హెూ మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, హైవేస్ మంత్రి నితిన్ గడ్కరి, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ తదితరులు అభినందనలు తెలిపారు.







**మోదీ ప్రభుత్వ విజన్‌కు బ్లూప్రింట్: అమిత్‌షా**

కేంద్ర బడ్జెట్‌పై అమిత్‌షా సోషల్ మీడియాలో ప్రధానమంత్రి మోదీ, ఆర్థిక మంత్రిని అభినందించారు. "ప్రతి రంగంలోనూ అభివృద్ధి చెందుతున్న, బెస్ట్ ఇండియా నిర్మాణం దిశగా మోదీ ప్రభుత్వ విజన్‌కు బడ్జెట్ 2025 ఒక బ్లూప్రింట్. రైతులు, పేదలు, మధ్యతరగతి ప్రజలు, మహిళలు, బాలల విద్య, న్యూట్రీషియన్ అండ్ హెల్త్ నుంచి స్టార్టప్, ఇన్నొవేషన్ వరకూ ప్రతి రంగంపైన బడ్జెట్‌లో దృష్టి సారించారు" అని అమిత్‌షా అన్నారు. మధ్యతరగతి వర్గం ఎప్పుడూ మోదీ హృదయంలో ఉంటారని, 12 లక్షల ఆదాయం వరకూ జీరో టాక్స్ వల్ల మధ్యతరగతి వర్గానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, లబ్దిదారులందరికీ ఈ సందర్భంగా అభినందలు తెలుపుతున్నానని అన్నారు.

**స్వయంసమృద్ధి భారత్‌కు చేయూత: శివరాజ్**

బీజేపీ 3.0 బడ్జెట్‌పై శివరాజ్ సింగ్ చౌహాన్ సంతోషం వ్యక్తం చేశారు. "స్వయం సమృద్ధి భారత్ నిర్మాణానికి ఈ బడ్జెట్ దోహదపడుతుంది. అభివృద్ధి భారత్ నిర్మాణాన్ని సాధించడానికి అవసరమైన పట్టుదల, గట్టి నమ్మకం బడ్జెట్‌లో కనిపించింది. బడ్జెట్‌లో వ్యవసాయం, రైతుల సంక్షేమానికి పెద్దపీట వేశారు. మధ్యతరగతి వర్గానికి భారీ గిఫ్ట్ ఇచ్చారు. ఆదాయం పన్ను పరిమితి రూ.12 లక్షలకు పెంచుతారని ఏ ఒక్కరూ ఊహించలేదు" అని అన్నారు. అన్నిరంగాల అభివృద్ధిపై బడ్జెట్ దృష్టి సారించిందన్నారు. ప్రజాసంక్షేమం, మానవతా దృక్పథంతో బడ్జెట్ రూపొందించినందుకు ప్రధాన మంత్రి మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని అన్నారు.

ఇన్నొవేషన్, ఇన్‌క్లూజన్: గడ్కరి

ఇన్నొవేషన్, ఇన్‌క్లూజన్, ఇన్వెస్ట్‌మెంట్ సహా సంస్కరణలు, యువనాయకత్వం, కమ్యూనిటీ పార్టిసిపేషన్, మహిళా సాధికారత, కేంద్ర రాష్ట్ర సమన్వయంతో అభివృద్ధికి బడ్జెట్ పట్టం కట్టిందని నితిన్ గడ్కరి అభినందించారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం, డిజిటల్ విస్తరమ, మౌలిక సదుపాయలతో సంపద వృద్ధి పెరుగుతుందన్నారు.

**అభివృద్ధి భారత్ దిశగా: రాజ్‌నాథ్ సింగ్**


అభివృద్ధి భారత్ దిశగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కలల సాకరం దిశగా రూపొందించిన అద్భుతమైన బడ్జెట్ ఇదని రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసించారు. యువత, పేదలు, రైతులు, మహిళలతో పాటు సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి బడ్జెట్ దోహదపడుతుందన్నారు. కాగా, బీజేపీ కేంద్రంలో వరుసగా మూడోసారి ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశంలోని పేదలు, యువకులు, రైతులకు లబ్ధి చేకూర్చడమే కాకుండా, మహిళా సాధికారణ, యువతకు ఉద్యోగావకాశాలు కల్పనకు దోపదపడుతుందని హర్యానా సీఎం నయబ్ సింగ్ సైనీ అన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితి రూ.5 లక్షలకు పెంచడం వల్ల తమ (హర్యానా) రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు.

కాగా, ఇది గొప్ప బడ్జెట్ అని, ముఖ్యంగా మధ్యతరగతి వారికి ఎంతో ప్రయోజనం చేకూరే బడ్జెట్‌అని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ప్రశంసించారు. రూ.12 లక్షల వరకూ పన్ను మినహాయింపు భారతదేశ ఆర్థిక వ్యవస్థలో మైలురాయని అన్నారు. వ్యవసహాయం రంగంలోనూ పలు స్కీమ్‌లు ప్రవేశపెట్టారని, ఇది పాథ్‌బ్రేకింగ్ బడ్జెట్ అని కొనియాడారు.

# తాజా బడ్జెట్‌లో మాల్దీవులకు పెరిగిన కేటాయింపులు

ఈసారి కేంద్ర బడ్జెట్‌లో భారత్ మాల్దీవులకు అందించే ఆర్థిక సాయాన్ని భారీగా పెంచింది. గతంలో పోలిస్తే ఈసారి మాల్దీవులకు అభివృద్ధి కోసం అందించే ఆర్థిక సాయాన్ని మోదీ ప్రభుత్వం ఏకంగా 28 శాతం మేర పెంచింది. గతేడాది ఇరు దేశాల మధ్య తీవ్ర దౌత్య ఉద్రిక్తతలు పొడచూపిన నేపథ్యంలో తాజా కేటాయింపులు ఆసక్తికరంగా మారాయి. ఉద్రికత్తల నడమ భారత్ అప్పట్లో మాల్దీవులకు అందించే నిధుల్లో కోత విధించింది. తదనంతరం, పరిస్థితులు సర్దుమణిగాయనేందుకు సూచనగా మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు మోదీ ప్రమాణస్వీకారానికి కూడా హాజరయ్యారు. దీనికి బలం చేకూర్చేలా భారత్ మార్లదీవులకు ఇచ్చే ఆర్థికసాయాన్ని మునుపెన్నడూ చూడని స్థాయిలో పెంచింది

బడ్జెట్ వివరాల ప్రకారం, ఈమారు మాల్దీవుల అభివృద్ధి కోసం ప్రభుత్వం 600 కోట్లు కేటాయించింది. ఇక గతేడాది మోదీ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ప్రభుత్వం కేవలం 470 కోట్లే కేటాయించింది. ఇక ఎన్నికల నాటి మధ్యంతర బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.600 కోట్లు కేటాయించడం గమనార్హం.



ప్రధాని మోదీ లక్షద్వీప సందర్శన తరువాత మాల్దీవులు అవాకులు చవాకులు పేలిన విషయం తెలిసిందే. తమ పర్యాటకులను భారత్ తన వైపు ఆకర్షించే క్రమంలో తీసుకున్న చర్య మోదీ పర్యటన అని భావించిన మాల్దీవుల నాయకులు అనవసర వ్యాఖ్యలు చేసి దౌత్య వివాదాన్ని రేకెత్తించారు. ఆ తరువాత ఇండియా వ్యతిరేక ప్రచారంతో గద్దెనెక్కిన ముయిజ్జు క్రమంగా భారత్‌తో సఖ్యత పెంచుకున్నారు.


ఇక పొరుగు దేశాలపై ప్రత్యేక దృష్టి పెట్టిన మోదీ ప్రభుత్వం ఈసారి బడ్జెట్‌లో భూటాన్‌కు అత్యధికంగా రూ.2150 కోట్ల నిధులను కేటాయించింది. నేపాల్‌కు రూ.700 కోట్లు కేటాయించింది. ఈ జాబితాలో మూడో స్థానంలో ఉన్న మాల్దీవులకు రూ.600 కోట్లు, మారిషస్‌కు రూ.500 కోట్లు ప్రకటించారు.

## ఈ బడ్జెట్‌లో ప్రజా సమస్యల కంటే రాజకీయాలకే అధిక ప్రాధాన్యం : మాయావతి



ఇవాళ పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బీఎస్పీ అధ్యక్షురాలు మాయవతి విమర్శలు గుప్పించారు. ఈ బడ్జెట్‌లో ప్రజా సమస్యల కంటే రాజకీయాలకే అధిక ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు. ఈ మేరకు మాయవతి తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. దేశం అధిక జనాభా, ద్రవ్యోల్బణం, పేదరికం, నిరుద్యోగం రోడ్లు, తాగునీరు , విద్య , వైద్యం లాంటి కనీస సదుపాయాల కొరత తదితర సమస్యలను ఎదుర్కొంటున్నదని, కేంద్ర బడ్జెట్‌లో ఇవేవీ ప్రస్తావనకు రాకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఏండ్ల కొద్ది కాంగ్రెస్ ప్రభుత్వాలు అనుసరించిన విధానాన్నే ఇప్పుడు బీజేపీ ప్రభుత్వాలు అనుసరిస్తూ వస్తున్నాయని మాయావతి మండిపడ్డారు. ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పక్కనపెట్టి రాజకీయ ప్రయోజనాల కోసం పనిచేస్తే సామాన్య ప్రజలకు మేలు జరగదని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వాలు రాజకీయ ప్రయోజనాలు చూసుకుంటే ప్రజా సమస్యలకు పరిష్కారం లభించదని వ్యాఖ్యానించారు. బీజేపీ 'డెవలప్డ్ ఇండియా' విజన్‌లో బహుజనులను కూడా కలుపుకుపోవాలని ఆమె చురకవేశారు.

## మళ్లీ భారీగా ఎన్‌కౌంటర్



**రాయ్‌పూర్, ఫిబ్రవరి 01:** ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకొంది. బీజాపూర్ జిల్లాలోని గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టులు, భద్రతా దళాలకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో 8 మంది మావోయిస్టులు హతమయ్యారు. అయితే మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని భద్రతా దళాలు వెల్లడించాయి. మరోవైపు మావోయిస్టుల కోసం భద్రతా దళాలు చేపట్టిన కూబింగ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. గంగలూరు పోలీస్ స్టేషన్ పరధిలో మావోయిస్టులు సమావేశమయ్యారంటూ భద్రతా దళాలకు శనివారం ఉదయం సమాచారం అందింది. దీంతో ఆ ప్రాంతానికి చేరుకొన్న భద్రత దళాలు కూంబింగ్ చేపట్టాయి. ఆ క్రమంలో వారికి మావోయిస్టులు ఎదురు పడ్డారు. దీంతో వారు.. భద్రతా దళాలపై కాల్పులకు తెగబడ్డారు. ఆ వెంటనే భద్రతా దళాలు స్పందించి.. ఎదురు కాల్పులకు దిగాయి. దీంతో ఇరువైపులా హెూరా హెూరీ కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో 8 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఈ సంఖ్య మరింత పెరిగవచ్చని భద్రతా దళాలు స్పష్టం చేస్తున్నాయి.

ఛత్తీస్‌గఢ్‌లో ఇప్పటికే పలు ఎన్‌కౌంటర్లు చోటు చేసుకున్నాయి. ఆ యా ఎన్‌కౌంటర్లలో భారీగా మావోయిస్టులు మరణించిన విషయం విధితమే. 2026, మార్చి మాసాంతానికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామంటూ కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే స్పష్టమైన ప్రకటన చేశారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఇప్పటికే దాదాపుగా మావోయిస్టులు తుడుచు పెట్టుకు పోయారు. ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యంలో మాత్రం వారి జాడ ఇంకా ఉంది. దీంతో ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఏరివేతకు కేంద్రం వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తోంది. అందులోభాగంగా మావోయిస్టులు లొంగి పోయి జన జీవన స్రవంతిలో కలవాలని పిలుపు నిచ్చిన సంగతి తెలిసిందే.

ఇక కేంద్రం హెూం శాఖ మంత్రి అమిత్ షా ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లో రెండు రోజులు పర్యటించారు. ఈ సందర్భంగా మావోయిస్టుల బాధిత కుటుంబాలతో సమావేశమయ్యారు. మహారాష్ట్రలోని గడ్చిరోలి పోలీస్ స్టేషన్‌లో సీఎం దేవేంద్ర ఫడణవీస్ సమక్షంలో పలువురు మావోయిస్టులు లొంగిపోయారు. ఇటీవల ఛత్తీస్‌గఢ్- ఒడిశా సరిహద్దుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో సీనియర్ మావోయిస్టు చలపతి మరణించారు. ఆయనపై రూ. కోటి రివార్డు ఉన్న సంగతి తెలిసిందే. ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఏరివేతకు భద్రత దళాలు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని ముందుకు వెళ్తున్నాయి. అందులోభాగంగా తరచూ ఎన్‌కౌంటర్లు చోటు చేసుకొంటున్నాయి.

## బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ వేసినట్టుంది



పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్-2025 పై లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ స్పందించారు. ఈ బడ్జెట్ 'బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ వేసినట్టుగా ఉంది అని ఆయన ఎద్దేవా చేశారు. ప్రస్తుతం ప్రపంచమంతా అస్థిరత నెలకొని ఉందని, ఇలాంటి సమయంలో దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుకోవాల్సిన అవసరం ఉన్నదని, కానీ ప్రభుత్వం దివాళా కోరు ఆలోచనలు చేస్తున్నదని ఆయన మండిపడ్డారు. ఈ మేరకు ఆయన తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. బడ్జెట్‌లోని సానుకూల అంశాలు, లోపాల ప్రస్తావన ఎత్తకుండా రాహుల్‌గాంధీ నేరుగా 'బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ లా బడ్జెట్ ఉంది' అని వ్యాఖ్యానించారు. అయితే మరోవైపు ప్రధాని నరేంద్రమోదీ మాత్రం బడ్జెట్‌పై ప్రశంసలు కురిపించారు. ఈ బడ్జెట్‌ను దేశంలోని 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షల బడ్జెట్‌గా అభివర్ణించారు. ఈ మేరకు ప్రధాని మోదీ ఒక వీడియో ప్రసంగాన్ని విడుదల చేశారు.

## అదుపుతప్పి కాలువలో పడ్డ వాహనం..

## ఏడుగురు దుర్మరణం

వివాహ వేడుకకు వెళ్లిన 14 మందితో తిరిగివస్తున్న వాహనం అదుపుతప్పి కాలువలో పడింది. ఈ ప్రమాదంలో ఏడుగురు దుర్మరణం పాలయ్యారు. ఇద్దరు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు. మరో ఐదుగురు గల్లంతయ్యారు. గల్లంతైన వారి కోసం గాలింపు కొనసాగుతోంది. హర్యానా రాష్ట్రం లోని ఫతేహాబాద్ జిల్లా లో ఈ ఘటన చోటుచేసుకుంది. శుక్రవారం రాత్రి హర్యానాకు చెందిన 14 మంది పంజాబ్‌లో ఓ వివాహ వేడుకకు హాజరై తిరిగి స్వస్థలానికి వస్తుండగా వారు ప్రయాణిస్తున్న వాహనం అదుపుతప్పి కాలువలో పడింది. ఇది గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానిక అధికారులు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. ముగ్గురిని రక్షించి ఆస్పత్రికి తరలించారు. వారిలో ఒకరు చికిత్స పొందుతూ మరణించారు. మిగతా ఇద్దరికి ప్రాణాపాయం తప్పిందని వైద్యులు వెల్లడించారు. శనివారం ఉదయం మరో ఆరు మృతదేహాలను వెలికితీశారు. ఇంకో ఐదుగురు గల్లంతయ్యారు. గల్లంతైన వారి కోసం గాలింపు కొనసాగుతోంది. మృతుల్లో ఓ ఏడాదిన్నర పసిబిడ్డ, పదేళ్ల బాలిక ఉన్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## జగద్గిరిగుట్ట కు చెందిన కృష్ణ గౌడ్

# హత్య కేసును ఛేదించిన బాలానగర్ పోలీసులు

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 01:** బాలానగర్ డిసిపి కార్యాలయంలో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశం లో డిసీపి సురేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జనవరి 30 ఉదయం నర్సాపూర్ ఎక్స్ రోడ్ సమీపంలో గుర్తు తెలియని మృతదేహం ఉన్నట్లు సమాచారం రావడంతో వెంటనే బాలానగర్ ఎస్ హెచ్ ఓ వారి బృందంతో అక్కడికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి వెంటనే మృత దేహాన్ని ఆసుపత్రికి తరలించి ఇది మర్డర్ కేసు కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు మొదలుపెట్టారు. మృతదేహం జగద్గిరిగుట్ట కు చెందిన కృష్ణ గౌడ్ (38) ఆటో డ్రైవర్ గా నిర్ధారించారు. సమాచారం కోసం ఇంటికి వెళ్ళగా ఇంట్లో వాళ్ళు ఎవరు లేరని వాళ్ల భార్య ఇచ్చిన వాట్సప్ స్టేటస్ ఆధారంగా అందులో ఉన్న నలుగురురిని పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చి విచారించగా అతని పేరు కృష్ణ గౌడ్ (38) ఆటో డ్రైవర్ గా పనిచేసుకుంటూ జీవనం గడిపేవాడని అతను మద్యానికి బానిసై తాగిన తర్వాత విచక్షణారహితంగా ఎదురుగా, పక్కన, చుట్టుప్రక్కల ఉన్న వాళ్లను నోటికొచ్చినట్టు మాట్లాడేవాడని ఆకుల కృష్ణ అనే ఆటో రిపేర్ చేసే వ్యక్తితో 500 రూపాయల విషయంలో గొడవ పడ్డారని అదే విషయంలో వారి కుటుంబ సభ్యులను కూడా అసభ్యంగా మాట్లాడడంతో అతనికి ఇతనిపై పగ పెరిగిందని ఇతన్ని ఎలాగైనా చంపి ప్రతీకారం తీసుకోవాలని అనుకున్నాడు. ఆకుల కృష్ణ తన స్నేహితులు రవి, నరేష్, శంకర్, అందరు కలిసి రవి అనే ఆటో డ్రైవర్ ఆటోలో బుధవారం రోజు మధ్యాహ్నం ఏడుపాయల గుడికి వెళ్లారని అక్కడ దర్శనం పూర్తి చేసుకొని మద్యం సేవించారని అదే సమయంలో దాన్ని వీడియో తీసిన కృష్ణ గౌడ్ స్టేటస్




పెట్టుకున్నాడని రాత్రి 10:30 ప్రాంతంలో ఇంటికి తిరిగి ప్రయాణం అయ్యారని అదే సమయంలో ఆటోలో నే అతని చేతులు కాళ్లు కట్టేసి తన వృక్షాల మీద విచక్షణారితంగా తలమీద, చాతి మీద, కొట్టడంతో అతను అక్కడే స్పృహ తప్పి పడిపోయాడని బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధి నర్సాపూర్ రోడ్ లో పడేయడంతో ఇంకా చనిపోయాడా లేదా అనే సందేహంతో మరల అతనిపై దాడి చేసి చనిపోయాడని నిర్ధారణ చేసుకున్న తర్వాత రాత్రి ఒకటిన్నర ప్రాంతంలో అక్కడ పడేసి వెళ్లిపోయారు. సీసీ కెమెరాల ఆధారంతో ఆటో వచ్చినట్టు గుర్తించారు. మృతుడి ఫోటోని సోషల్ మీడియాలో పెట్టడం ద్వారా ఒక ఆటో డ్రైవర్ గుర్తించి అతని వివరాలు తెలిపారని ఈరోజు నిందితులని కృష్ణ, నరేష్, రవి, శంకర్, నలుగురు నిందితులను బాలానగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. ఈ కేసును ఛేదించిన బాలానగర్ ఎస్ ఓ టి డిసిపి శ్రీనివాస్, అడిషనల్ డిసిపి విశ్వ ప్రసాద్, బాలనగర్ ఎస్సైలు శివ, రాజు, బాలానగర్ డి ఐ నాగిరెడ్డి ఎస్సైలు గౌతమ్,రామ్ నారాయణ, మరి వారి సిబ్బంది అందరికీ రివార్డ్స్ ఇచ్చి అభినందించారు.


## చేనేత సహకార సంఘంలో "శ్రీ భక్త మార్కండేయ స్వామి" జయంతి వేడుకలు





**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ టౌన్ ప్రతినిధి ఫిబ్రవరి 01:** హుజురాబాద్ పట్టణంలోని చేనేత సహకార సంఘంలో "శ్రీ భక్త మార్కండేయ స్వామి" జయంతి సందర్భంగా చేనేత సహకార సంఘం అధ్యక్షులు ఎలిగేటి ఉపేందర్ ఆధ్వర్యంలో "శ్రీ మార్కండేయ స్వామి పూజ కార్యక్రమాలు"పూజారి కుసుమ నాగరాజు చే ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షులు వేముల యాదగిరి మరియు సంఘం మేనేజర్ నక్క వైకుంఠం , రాజగోపాల్, గుండేటి దేవయ్య పద్మ శాలి సంఘం నాయకులు సబ్బని రాజేందర్, పద్మ శాలి సేవా సంఘం అధ్యక్షులు సంగెం సత్యనారాయణ, కూరపాటి రామచంద్రం మరియు సంఘం నేత కార్మికులు పాల్గొన్నారు

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ని కలిసిన రాజేష్



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఫిబ్రవరి 01:** సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గా నూతనంగా ఎన్నికైన జాన్ వెస్లీ తో పాటు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బండారు రవికుమార్ ని డివైఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా నాయకుడు చెన్న రాజేష్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర సిపిఎం పార్టీ పిలుపు మేరకు పార్టీలో చురుకుగా పాల్గొంటూ పార్టీ అభివృద్ధి కోసం పాటుపడతారని ఈ సందర్భంగా రాజేష్ తెలిపారు.

## డాక్టర్ వేణుగోపాల్ ను పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం ప్రతినిధి ఫిబ్రవరి 1:** శ్రీరంగాపురం మండల కేంద్రానికి చెందిన డాక్టర్ వేణుగోపాల్ కు ఓపెన్ హార్ట్ సర్జరీ జరిగిందన్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వెంట వనం రాములు ,కురుమన్న, కర్రె స్వామి,శంకర్ నాయుడు, విశ్వరూపం, గోవిందు నాయుడు ,శివ శంకర్ గౌడ్, రాజశేఖర్, మధు, వీరస్వామి ,శ్రీధర్ రెడ్డి, శ్రీను, అంజి, నరేష్ నాయుడు, వెంకటేష్ సాగర్, సిరాజ్,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే

# దళితులకు న్యాయం..ప్రణవ్

- మాట ఇచ్చాం, నెరవేర్చుకున్నాం
- దళిత బంధు నిధులు రాకుండా ఆపింది కౌశిక్ రెడ్డి
- నిధుల విడుదలకు కృషిచేసిన సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు
- త్వరలోనే జర్నలిస్టుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తా..
- ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల కౌశిక్ రెడ్డి ఓర్వలేకపోతున్నాడు.

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి ఫిబ్రవరి 01** కాంగ్రెస్ ప్రభుత్వంలోనే బలహీనవర్గాలకు న్యాయం జరుగుతుందని,దళిత బంధు నిధుల విడుదల ద్వారా మరోసారి అది రుజువైందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం రోజున ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెండేళ్లు ఎమ్మెల్సీ గా,ప్రభుత్వ విప్ గా ఉన్న కౌశిక్ రెడ్డి దళిత బంధు నిధులు విడుదల చేయడానికి ఎందుకు ప్రయత్నించలేదని ప్రశ్నించారు.దళితుల భావోద్వేగాలను రెచ్చగొట్టి దళితులతో దళిత బంధు రాజకీయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగినట్టు దళిత బంధు నిధుల విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా లబ్ధిదారులకే నిధులు వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు .కేసీఆర్,కేటీఆర్ కు దగ్గర అని చెప్పుకొని సోషల్ మీడియాలో రీల్స్ చేసుకోవడంపై ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో లేదని,ప్రభుత్వ పథకాలపై కౌశిక్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.



మార్చ్ 31 వరకు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందిస్తామని తెలియజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల పట్ల కౌశిక్ రెడ్డి ఓర్వలేకపోతున్నాడని,తెలంగాణ భవన్లో ప్రెస్ మీట్ లు పెట్టడం కాదని ప్రజల వద్దకు వెళ్తే వారే కౌశిక్ రెడ్డి కి తగిన బుద్ధి చెప్తారని అన్నారు.

**జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి..**

ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిగా ఉండే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ తెలిపారు. తమ సమస్యల పరిష్కారానికి పలువురు జర్నలిస్టులు ప్రణవ్ నివాసంలో కలవగా వారు తెలిపిన ప్రతి సమస్యను తెలుసుకున్న ప్రణవ్ వారి సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

## ఎల్లారెడ్డి పేట కు చేరిన కుంభ మేళా నీరు





**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఫిబ్రవరి 01:** ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ రాజ్ లో జరిగిన కుంభ మేళా కు వెళ్లిన తాజా మాజీ సర్పంచ్ నేవూరి వెంకట్ రెడ్డి మిత్ర బృందం ఎల్లారెడ్డి పేట వస్తూ కుంభ మేళా లోని త్రివేణి సంగమ గంగా నది నీటిని తీసుకు వచ్చారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ కు రాగి చెంబులో అట్టి పవిత్ర జలాలను అందజేశారు. తీసుకువచ్చిన త్రివేణి సంగమం జలాన్ని స్థానిక మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ లో కలిపారు .ఈ కార్యక్రమం లో రెడ్డి సంఘం మాజీ మండల అధ్యక్షులు గన్న మల్లారెడ్డి,మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాల రాజ్ యాదవ్ గ్రామ పంచాయతీ సిబ్బంది కటకం రామచంద్రం, హబీబ్, పిట్ల రాజు, బిల్ కలెక్టర్ నరేష్,మల్లారపు నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం





**ఎమ్మెల్యే మందుల సామేలు**

**రాపాక (డి) గ్రామంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలను ప్రారంభించిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు**

**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు మండల ప్రతినిధి ఫిబ్రవరి 01 :** క్రీడల తో మానసిక ఉల్లాసం కలుగుతుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల పరిధిలోని రాపాక (డి ) గ్రామంలో యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడోత్సవాలను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ప్రారంభించారు. సందర్భంగా మందుల సామేలు మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల స్నేహభావం పెంపొందుతుందని, క్రీడలు ఆడటం వల్ల మానసిక ఉల్లాసం తో పాటు దేహదారుఢ్యానికి ఎంతో దోహద పడతాయన్నారు . అనంతరం క్రీడాకారులతో కబడ్డీ ఆడి అక్కడున్న వారిని ఉత్తేజ పరిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పోలెబోయిన లింగయ్య యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ దైద పురుషోత్తం రెడ్డి , అడ్డ గూడూరు పిఎస్సిఎస్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, మోత్కూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, పిఎస్సిఎస్ వైస్ చైర్మన్ చెడే చంద్రయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇటికాల చిరంజీవి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాలెంల సాగర్, చిత్తలూరు సోమన్న , కాంగ్రెస్ యూత్ నాయకులు పరశురాములు, శ్రీకాంత్, మహేష్ కమిటీ నిర్వాహకులు,కబడ్డీ కమిటీ నిర్వాహకులు రాపాక గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వాగుల పై వంతెనలు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు పట్టించుకోని అధికారులు


**-పటేల్ వంశీ రెడ్డి**



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఫిబ్రవరి 01:** వాగుల వద్ద వంతెనల నిర్మాణం చేపట్టాలని అంతర్జాతీయ మానవ హక్కుల కమీషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పటేల్ వంశీ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని పలు వాగులతో పాటు కొల్లూరు వాగును పరిశీలిస్తూ ఆయన మాట్లాడుతూ ప్రజలు వాగు దాటి వెళ్ళడానికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆలేరు కొలనుపాక శారాజీపేట తదితర గ్రామాల రోడ్డు మార్గాన పనుల నిమిత్తం వెళ్లే వాహనదారులకు వాగు ఒక సమస్య అయితే రోడ్లు గుంతల మయం కావడం కూడా మరో సమస్యగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం సమస్యల పరిష్కారం కోసం పనులు చేపట్టాలని కోరారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో చిన్న జీయర్ స్వామి చే తీర్థ గోష్టి నూతన శిఖర ప్రతిష్ట

**పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి ఫిబ్రవరి 01:** ఉప్పల్ నియోజకవర్గం మీర్ పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని మంగాపురం కాలనీలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి చే స్వామి వారి సన్నిధిలో భక్తులకు తీర్థ గోష్టి నూతన శిఖర ప్రతిష్ట (సుదర్శన చక్రం) కుంభాభిషేకం పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ లు గొల్లూరి అంజయ్య, గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు ఆలయ ఈవో రవీందర్ రెడ్డి మరియు ఆలయ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కలర్స్ థీమ్ పార్క్ ప్రారంభించిన మేయర్ గద్వాల విజయలక్ష్మి

పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే కార్పొరేటర్






**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి ఫిబ్రవరి 01:**ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ సమీపాన 3 కోట్ల రూపాయల తో ఏర్పాటు చేసిన కలర్స్ థీమ్ పార్క్ ను జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి , డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ...కలర్స్ థీమ్ పార్క్ ఆహ్లాదకరంగా బాగుందని అన్నారు. చిన్నారులు పెద్దలు కలిసి ఉదయం సాయంత్రం వేళల్లో పార్కు లో సేద తీరవచ్చని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ లో కూడా అవసరమైన చోట పార్కులను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. బండారు లక్ష్మారెడ్డి లాంటి ఎమ్మెల్యే మీకు దొరకడం ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు అదృష్టమని అన్నారు. ముందుండి పనులను ఎమ్మెల్యే చేయిస్తారని ఆమె ఎమ్మెల్యేను అభినందించారు. అనంతరం ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలు పార్కులను వినియోగించుకోవాలని సూచించారు. ఇంకా నియోజకవర్గ పరిధిలోని అవసరమైన చోట పార్కులను రోడ్లను మౌలిక వసతులను ఏర్పాటు చేస్తామని అన్నారు, అనంతరం కార్పొరేటర్ థీమ్ పార్క్ లో ఓపెన్ జిమ్, లైటింగ్ షో, వంటివి ఏర్పాటు చేయాలని మేయర్ ని పన్నాల దేవేందర్ రెడ్డి కోరారు. దీనికి మేయర్ స్పందిస్తూ అధికారులను ఆ పనులు చేపట్టాలని ఆదేశించారు,

కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... గతంలో ప్రస్తుతం ఉన్న పార్కులో రెండు నియోజకవర్గాలకు సంబంధించిన చెత్తను డంపింగ్ చేస్తూ ఉండేది. సూర్య నగర్ ఎస్సీ బస్తి, సుభాష్ నగర్, ఎన్ ఎఫ్ సీ నగర్ ఇతర కాలనీ వాసులతో పెద్దలు తో కలిసి పోరాటం అనంతరం ఇక్కడ పార్కును ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. థీమ్ పార్క్ నిర్వహణ కోసం కమిటీని వేసుకొని నడిపిస్తే బాగుంటుందన్నారు. మేయర్ ,డిప్యూటీ మేయర్ ఎమ్మెల్యే పార్కును ప్రారంభించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, డీసీ జగన్, ఇంజనీరింగ్ అధికారులు మల్లాపూర్ డివిజన్ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

## అరిసెల్ల వెంకటేష్ భార్య సరితకు టాటా ఎఐఎ 95 లక్షల భీమా చెక్కు అందజేత

ప్రతి ఒక్కరూ విధిగా ఇన్సూరెన్స్ చేయించుకోవాలి టాటా ఎఐఎ ఇన్సూరెన్స్




**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఫిబ్రవరి 01:** కుటుంబ యజమాని లేని పక్షంలో ఆ కుటుంబానికి అండగా ఉండే ఏకైక సాధనం ఇన్స్యూరెన్స్ అని టాటా ఎఐఎ కరీంనగర్ జిల్లా సీనియర్ బ్రాంచ్ మేనేజర్ సూర రామకృష్ణా రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా భీమారం మండలం రాగోజిపేట గ్రామానికి చెందిన అరిసెల్ల వెంకటేశం 2023 మార్చి నెలలో టాటా ఎఐఎ ఇన్సూరెన్స్ కంపెనీ లో 50 లక్షలు విలువ చేసే టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకున్నారు . అరిసెల్ల వెంకటేశం ప్రమాదవశాత్తు దసరా పండుగ రోజున విద్యుత్ ఘాతంతో చనిపోయారు . ఆయన కు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు టాటా ఎఐఎ ఇన్సూరెన్స్ కంపెనీ నుండి సాధారణ భీమా 50 లక్షలు మరియు ప్రమాద బీమా 45 లక్షలు మొత్తం కలిపి రూ. 95 లక్షలు విలువ చేసే చెక్కును ఆయన భార్య సరిత మరియు ఆయన తల్లిదండ్రులకు వారి నివాసంలో చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ బ్రాంచ్ సీనియర్ మేనేజర్ రామకృష్ణా రెడ్డి టర్మ్ ఇన్సూరెన్స్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలని లక్ష్యంతో సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రతి భారతీయుని కి ఇన్సూరెన్స్ కనిపించాలనే మా లక్ష్యం అని అన్నారు ప్రతి ఒక్కరూ నమ్మకమైన కంపెనీలో ఇన్సూరెన్స్ తీసుకోవాలని సూచించారు. ఇంటి పెద్దను కోల్పోయిన మా కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకున్న టాటా ఎఐఎ సంస్థకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఆదర్శ కుమార్ బ్రాంచి ప్రతినిధులు బాపు రెడ్డి, బొమ్మ సాయి శరణ్, రాజేందర్, సతీష్, సత్యజిత్, ప్రశాంత్ రమేష్ పాల్గొన్నారు.

## ఈ నెల 7 న జరుగబోయే వేయి గొంతులు లక్ష డప్పులు విజయవంతం చేయాలి





**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఫిబ్రవరి 01 :** జగిత్యాల జిల్లా భీమారం మండలంలోని ఒడ్యాడు ఈదుల్ లింగం పేట గ్రామాల మాదిగ కుల సంఘం సభ్యులను కలిసి హైదరాబాదులో జరగబోయే కార్యక్రమానికి హైదరాబాద్ లోని లక్ష డప్పులు వేల గొంతుకలు కార్యక్రమానికి స్వచ్ఛందంగా ప్రతి మాదిగ జాతి బిడ్డ చంకన డప్పు వేసుకొని తరలి రావాలని భీమారం మండల తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బంగారు దీపక్ తో పాటు ఎమ్మార్పీఎస్ భీమారం మండల అధ్యక్షుడు చిలివేరి వెంకటేష్ మాదిగ సంఘం భీమారం మండల అధ్యక్షుడు దువాస గంగాధర్ మంతెన రాజేందర్ లింగంపల్లి గంగరాజం లింగంపల్లి గణేష్ ఎర్రల రాజేష్ ఎర్రల అజయ్ కత్తెర పాక లక్ష్మణ్ లు రెండు గ్రామాల మాదిగ కుల సంఘం సభ్యులను కోరారు

# త్రివేణి పాఠశాలలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శన లో పాల్గొన్న త్రివేణి స్కూల్ డైరెక్టర్ వీరేంద్ర చౌదరి





త్రివేణి స్కూల్ ప్రిన్సిపల్ అనిత రావు ఆధ్వర్యంలో ఘనంగా సైన్స్ ఎక్స్పో

**షణ్ముఖ వెలుగు హాఫీజ్ పేట్ ప్రతినిధి ప్రతిఫిబ్రవరి 01** శేరిలింగంపల్లి పరిధిలోని త్రివేణి పాఠశాల విద్య సంస్థ లో జరిగిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శన లో పాల్గొన్న త్రివేణి స్కూల్ డైరెక్టర్ వీరేంద్ర చౌదరి, త్రివేణి స్కూల్ ప్రిన్సిపాల్ అనితా రావు. త్రివేణి స్కూల్ డైరెక్టర్ వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ శేరిలింగంపల్లి, త్రివేణి పాఠశాలలో ప్రీ ప్రైమరీ మొదలు కొని తొమ్మిదవ తరగతి వరకు విద్యార్థినీ విద్యారులు అందరు కలిసి విద్యా వైజ్ఞానిక ప్రయోజన కార్యమాలకు ప్రాజెక్టులు తయారు చేసి ఘనంగా వైజ్ఞానిక ప్రదర్శనలు చేశారని తెలిపారు . ఈ కార్యక్రమంలో నాలుగు వందలకు పైగా సైన్స్ ఎక్స్పో ప్రాజెక్టులకు ఈ సందర్శనలో ఉంచారు. విద్యార్థిని విద్యార్థుల కలిసి చక్కగా తమ మేధాశక్తి నీ ప్రదర్శించడం జరిగినది ఉపాధ్యాయుల సహకారం తో చేసిన వైజ్ఞానిక ప్రతి రూపాలు, యోజన పరికరాలు ఎలా ఉపయోగ పడతాయో తెలియజేశారు విద్యార్థుల యొక్క ప్రతిభను గుర్తించడమే తమ యొక్క ఉపాధ్యాయుల లక్ష్యం అని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క తల్లిదండ్రులకి కన్నుల పండుగగా వారి యొక్క కళ్ళల్లో హర్షిత భావంతో వ్యక్తం చేశారు ఈ యొక్క కార్యక్రమం విజయవంతం చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల డైరెక్టర్ డి ఆర్ వీరేంద్ర చౌదరి సెంట్రల్ అకాడమిక్ కో ఆర్డినేటర్ నటరాజ్ సెంట్రల్ సైన్స్ ఆఫీసర్ సుబ్బారావు సెంట్రల్ ప్రైమ ఇంచార్జి అర్చనా సి ఆర్ ఓ సాయి నర్సింహారావు ఏసీ ఆర్వో నరేష్ టీచర్ సుప్రీయా టీచర్ జ్యోతి విశ్వనాథ్ విద్యార్థులు విద్యార్థినీలు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# మోత్కూరు లో ఈ నెల 3 న నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం

మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లంభట్ల పూర్ణచంద్రరావు రావు



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు మండల ప్రతినిధి ఫిబ్రవరి 01:** ఈనెల 3 వ తేదీన మోత్కూరు మండల కేంద్రంలోని ఎల్ఎన్ గార్డెన్స్ లో ఉదయం 11 గంటలకు జరిగే తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లంభట్ల పూర్ణచంద్రరావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్, అడ్డ గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాచకొండ రమేష్ పిలుపునిచ్చారు. శనివారం అడ్డ గూడూరు మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మోత్కూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి నియోజకవర్గంలోని ఆయా మండలాల మండల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మాజీ జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, సింగల్ విండో చైర్మన్ లు, డైరెక్టర్లు, ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, మహిళా విభాగం నాయకురాలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్యుఐ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం కు,ఇటీవల నూతనంగా నియమితులైన యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి కి మరియు ఇటీవల యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన నాయకులకు సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అనంతరం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి వెళ్లేలా, నియోజకవర్గంలో నికార్సైన కాంగ్రెస్ కార్యకర్తలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలనే అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు వల్లంభట్ల రవీందర్ రావు, గూడేపు పాండు, బొమ్మ గాని లక్ష్మయ్య, పట్టణ అధ్యక్షుడు పూల పల్లి సోమిరెడ్డి, ఉపాధ్యక్షుడు కడారి రమేష్, చేడే మహేందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి సందీప్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చేడే అంబేద్కర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారి శెట్టి మల్లేష్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కప్పల రాజేష్, మాజీ సర్పంచ్ మంద రామచంద్రు, గ్రామ శాఖ అధ్యక్షులు దురుసోజు రవీంద్ర చారి, కన్నె బోయిన లింగ స్వామి, బాలశౌరి, రాచకొండ శీను, రవి, నిమ్మల సత్తయ్య, మేడ బోయిన లింగయ్య, మంద లక్ష్మణ్, మందుల వెంకటేష్, సమీర్, బోడ పాండు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు





వైభవంగా మార్కండేయ శోభాయాత్ర

**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఫిబ్రవరి 01:** ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలోని మార్కండేయ స్వామి ఆలయంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆనందయ్య శర్మ, ఉమా శంకర్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం గణపతి ,గౌరీ కలశ పూజ లింగార్చన తదితర కార్యక్రమాలను నిర్వహించారు. వేద మంత్రోచ్చారణలతో హోమం నిర్వహించారు. హోమ కార్యక్రమంలో పలువురు పద్మశాలి సంఘానికి చెందిన దంపతులు పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారికి మంగళ హారతులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి, ఎఎంసి చైర్ పర్సన్ సబేరా బేగం గౌస్, ఫ్యాక్స్ చైర్మన్ కృష్ణారెడ్డి, తాజా మాజీ జడ్పిటిసి లక్ష్మణరావు, ప్రముఖ వైద్యుడు సత్యనారాయణ స్వామి, తాజా మాజీ ఎంపీటీసీ నాగరాణి ఆయా గ్రామాల తాజా మాజీ ప్రజా ప్రతినిధులు ఆయా పార్టీల నాయకులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం గ్రామ పురవీధుల గుండా మార్కండేయ స్వామి వారి శోభాయాత్ర ను కన్నుల పండుగ నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాబు, పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు దేవాంతం, ప్రధాన కార్యదర్శి రమేష్, ఉపాధ్యక్షులు దేవదాస్, సుదర్శన్, సంయుక్త కార్యదర్శి అంబాదాస్, కోశాధికారి బాలరాజు, యూత్ అధ్యక్షుడు భాస్కర్, కార్యదర్శి విష్ణుమూర్తి ,ఉపాధ్యక్షులు శ్రీనివాస్, సభ్యులు భాస్కర్ శ్రీకాంత్, మనోహర్ ,రమేష్, అజయ్, రవి ,భీమేశ్వర్, నందన్, రాజు ,నాయకులు గౌస్ రామ్ రెడ్డి గిరిధర్ రెడ్డి లింగా గౌడ్, కిషన్, ఎల్లయ్య, పరశు రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ఫోర్స్ చైర్మన్ డి ఆర్ నరేందర్ రెడ్డి కి ఎమ్మెల్సీ టికెట్ ఖరారు





సంబరాలలో ఎన్ ఎస్ యూ ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఇమ్రాన్

**షణ్ముఖ వెలుగు జమ్మికుంట మండలం ప్రతినిధి ఫిబ్రవరి 01:** జమ్మికుంట పట్టణంలోని స్థానిక గాంధీ చౌరస్తాలో ఆల్ఫోర్స్ చైర్మన్ డి ఆర్ నరేందర్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చినందుకు జమ్మికుంట లో టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకున్నారు . అనంతరం కరీంనగర్ జిల్లా ఎన్ ఎస్ యూ ఐ ఉపాధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్ మాట్లాడుతూ డి ఆర్ నరేందర్ రెడ్డి ఉపాధ్యాయులుగా ఉండి అనంతరం విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, విద్యను అందిస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ లక్షలాది నిరుద్యోగ యువత ఉద్యోగాల్లో తన పాత్ర క్రియాశీలక మయినదని తను ఉపాధ్యాయునిగా ఉంటూ అంచెలంచెలుగా ఎదుగుతూ ఆల్ఫోర్స్ సంస్థలను ప్రారంభించి కరీంనగర్ పేరును రెండు రాష్ట్రాలకు తెలియ జేసిన నరేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ వేలాదిమంది నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించి వాళ్ళ బ్రతుకులో వెలుగులు నింపారని 55 ఆల్ఫోర్స్ సంస్థలు నిర్మించి,పది వేల మంది కి పైగా నిరుద్యోగులకు ఉపాధ్యాయులు గా ఉద్యోగాలు ఇచ్చారని ఎన్నో స్వచ్ఛంద సంస్థలకు తన వంతు సహాయం చేసి ప్రజల గుండెల్లో ఉన్న ఇట్లాంటి వారికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ప్రకటించినందుకు మల్లికార్జున ఖర్గే రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి,మహేష్ కుమార్ గౌడ్ పొన్నం ప్రభాకర్ బల్మూరి వెంకట్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ సన్నీ , సీనియర్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు జియా ఉల్ అలీ, అజ్మద్,సోహల్, సమీర్ నరేష్,రాజేష్,బబ్లూ,మహేష్, సలీం తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మున్సిపల్ చైర్మన్ కు ఘన సన్మానం

బిఆర్ఎస్ పార్టీ అర్బన్ ప్రెసిడెంట్ టంగుటూరి రాజకుమార్

**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి ఫిబ్రవరి 01:** జమ్మికుంట మున్సిపల్ తాజా, మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వరరావు తన ఐదు సంవత్సరాల పదవీకాలం ఇటీవల ముగిసినందున అతనిని బిఆర్ఎస్ పార్టీ అర్బన్ ప్రెసిడెంట్ టంగుటూరి రాజకుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ 30 వార్డుల అధ్యక్షులు ఆయన స్వగృహంలో శనివారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అర్బన్ ప్రెసిడెంట్ టంగుటూరి రాజ్ కుమార్ తో పాటు వార్డు అధ్యక్షులు ఎల్కపెల్లి రాజేష్, కాటి పల్లి మధుసూదన్ రెడ్డి, బిట్ల శ్రీనివాస్, ఎండి ఖదీర్ ,మాణిక్యం, సాయి, బుర్ర సంపత్, రామస్వామి, జమీర్, బుర్ర శ్రీనివాస్ గౌడ్,ఆయూబ్



ఫసియొద్దీన్ ముద్రగడ నవీన్ కుమార్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, నాగపురి శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్, తిరుపతి, పంజాల వీరస్వామి, దీటి భీమన్న తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకులు నాదమయ్య హఠాన్మరణం

రావుల చంద్రశేఖర్ రెడ్డి, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సంతాపం



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండల ప్రతినిధి ఫిబ్రవరి 01 :** పెబ్బేరు మండలం పాత పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్,బిఆర్ఎస్ నాయకుడు నాదమయ్య గుండెపోటుతో శనివారం ఉదయం మరణించాడు. విషయం తెలుసుకున్న మాజీ రాజ్యసభ సభ్యుడు రావుల చంద్రశేఖర్ రెడ్డి,మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...క్రమశిక్షణ కలిగిన నాయకుడిని కోల్పోవడం దురదృష్టకరమని అన్నారు. ఆయన మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు పార్టీ మండల అధ్యక్షులు వనం రాములు,కర్రెస్వామి, రాజశేఖర్,శంకర్ నాయుడు, ఎల్లారెడ్డి, విశ్వరూపం, వడ్డే రమేష్,ఎండి మజీద్,చిన్న ఎల్లారెడ్డి,ఆంజనేయులు,జగన్నాథం నాయుడు, పాత పల్లి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరు మండలానికి కోటి 20 లక్షల నిధులు మంజూరు

హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండల ప్రతినిధి ఫిబ్రవరి 01:** పెబ్బేరు మండలానికి కోటి 20 లక్షల నిధులు మంజూరు కావడం హర్షించదగ్గ విషయమని పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి పెబ్బేరు మండల పరిధిలోని పలు గ్రామాలకు నిధులు మంజూరు చేశారని పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పెబ్బేరు మండల పరిధిలోని గ్రామాలకు ఎస్సీ,ఎస్టీ కాలనీల్లో సిసి రోడ్లు అండ్ చైన్ రైట్స్ ద్వారా కోటి 20 లక్షల దాకా నిధులు మంజూరు చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘా రెడ్డికి మండల కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోదిని రెడ్డి,జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి.రాంచంద్రారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్ సాగర్,సురేందర్ గౌడ్,గంధం రంజిత్ కుమార్ ,యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పంచాయితీ ఎన్నికలపై కమలం ఫోకస్



**హైదరాబాద్ :** తెలంగాణలో త్వరలోనే గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్న వేళ.. కమలం పార్టీ కీలక చర్యలు తీసుకుంటుంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కొత్త అధ్యక్షులను ఎంపిక చేసే పనిలో పడింది. ఈ క్రమంలోనే ఇప్పటికే వార్డు, గ్రామ, మండల, డివిజన్ అధ్యక్షుల నియమాకాన్ని పూర్తి చేసింది. అనంతరం జిల్లా అధ్యక్షుల నియామకంపై దృష్టి పెట్టింది. ఈ నేపథ్యంలోనే సోమవారం కొత్త జిల్లా అధ్యక్షులను కమలం పార్టీ హైకమాండ్ ప్రకటించనుంది. ఈ మేరకు బీజేపీ తెలంగాణ ఇంఛార్జ్ సునీల్ బన్సల్, ఎన్నికల పరిశీలకులు అరవింద మీనన్, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డిలు కేంద్ర నాయకత్వంతో చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు బీజేపీ హైకమాండ్ ఓకే చెప్పడంతో జిల్లా అధ్యక్షుల ఎంపికకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలోనే జిల్లా అధ్యక్షులుగా పోటీ పడేవారు.. చి నామినేషన్లు దాఖలు చేసేందుకు అవకాశం కల్పించింది. అయితే రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 11 జిల్లాల అధ్యక్షుల ప్రకటనను హైకమాండ్ పెండింగ్‌లో పెట్టినట్లు తెలుస్తుంది. మిగిలిన 22 జిల్లాలకు ఆశావాహుల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. ఆ తర్వాత నామినేషన్లను పరిశీలించి.. కొత్త జిల్లా అధ్యక్షులను సోమవారం బీజేపీ హై కమాండ్ ప్రకటించనుంది. మరోవైపు.. 2 నెలల క్రితం నుంచే రాష్ట్రంలో పార్టీలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బీజేపీ జోరుగా నిర్వహించింది. ఆ తర్వాత కొన్నిరోజులకు బీజేపీ యాక్టివ్ మెంబర్ షిప్ డ్రైవ్‌ను కూడా చేపట్టింది. ఆ తర్వాత సంక్రాంతి పండగ వరకు గ్రామంలో వార్డు స్థాయి నుంచి మొదలుకొని దేశంలోనే జాతీయ అధ్యక్షుడి వరకు అన్ని ఎన్నికలు పూర్తి చేయాలని కమలం పార్టీ భావించినప్పటికీ కొన్ని కారణాల వల్ల ఈ ఎన్నికల ప్రక్రియ పూర్తి కాలేదు. అయితే.. ఒక్కో రాష్ట్రంలో స్థానిక పరిస్థితులకు తగ్గట్టు.. యువత, మహిళలకు పెద్దపీట వేస్తున్న కమలం పార్టీ.. యాక్టివ్‌గా ఉన్న కార్యకర్తలను వార్డు స్థాయి నుంచి మొదలుకుని.. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో బాధ్యతలు అప్పగించేందుకు రంగం సిద్ధం చేస్తోంది. మరోవైపు.. బీజేపీలో మొదటి నుంచి అధ్యక్షుడి ఎన్నికల ప్రక్రియ ఒక పద్ధతి ప్రకారం జరుగుతుంది. ఈ క్రమంలోనే మొదట బూత్ అధ్యక్షుడి నుంచి మొదలుకొని వార్డు, గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అధ్యక్షుల నియామకం ఉంటుంది. ప్రస్తుతం దేశంలోని అనేక రాష్ట్రాల్లో ఈ రాష్ట్ర స్థాయి ఎన్నికలు కొనసాగుతున్నాయి. ఇక త్వరలోనే రాష్ట్ర అధ్యక్షుడి ఎంపిక కూడా ఉంటుందని పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. ప్రస్తుతం తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కొనసాగుతున్నారు. కిషన్ రెడ్డి తర్వాత రాష్ట్ర బీజేపీ పగ్గాలు ఎవరికి అప్పగించాలి అనేది హైకమాండ్ తర్జన భర్జన పడుతోంది. మరోవైపు.. ప్రస్తుతం అధ్యక్ష రేసులో కీలక నేతలు ఆశతో ఉన్నారు. అయితే బీజేపీ హైకమాండ్.. బీసీ నేతలకు అధ్యక్ష పదవి ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు మరోసారి బండి సంజయ్‌కే పార్టీ బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని పార్టీ కార్యకర్తలు, నేతల్లో జోరుగా చర్చ జరుగుతోంది. అయితే పార్టీ అధ్యక్షుడిగా ఎవరిని నియమిస్తారో.. దాని ప్రభావం రాష్ట్రంలో పార్టీపై పడనున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే హైకమాండ్ ఆచితూచి వ్యవహరిస్తోంది. అయితే అన్ని రాష్ట్రాల అధ్యక్షుల ఎన్నిక పూర్తి అయిన తర్వాతే జాతీయ అధ్యక్షుడి నియామకం జరగనుంది. ప్రస్తుతం బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఉన్న జేపీ నడ్డా.. ఇప్పుడు కేంద్రమంత్రిగా ఉన్నారు. ఆయన పదవీ కాలం ఇప్పటికే ఎప్పుడో పూర్తి అయినా.. పలు కారణాల వల్ల పొడిగిస్తూ వస్తున్నారు

## వెంకట్రావు పేట గ్రామ మాల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఫిబ్రవరి 01:** జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ భీమారం మండలంలోని వెంకట్రావు పేట గ్రామానికి చెందిన ఎస్సి మాల కుల సంఘం సభ్యులు సమావేశమై గ్రామానికి సంబంధించిన మాల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . ఈ ఏకగ్రీవ ఎన్నికల్లో కుల సంఘం అధ్యక్షులుగా అంగడి స్వామిని గ్రామ అధ్యక్షులుగా భూరం అరుణ్ సలహాదారులుగా ముద్దమల్ల గంగాధర్, కోశాధికారిగా ఎర్ర సంజీవ్, కొలకని గొస్కుల గంగారాం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ మాల సంఘం యొక్క బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేస్తామని కుల సంఘం సభ్యులందరిని కలుపుకొని ముందుకెళ్తామని ఈ అవకాశాన్ని కల్పించిన కుల సంఘం సభ్యులందరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు

## మల్లాపూర్ మండల కేంద్రంలో ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ మండల ప్రతినిధి ఫిబ్రవరి 01:** మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా మార్కండేయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు రుద్ర రాంప్రసాద్, మోర సతీష్, పెంబి ప్రశాంత్, సిరిపురం రవీందర్, బీజేపీ పార్టీ మండల అద్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లెందుల రాజు ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు





**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి ఫిబ్రవరి 01:** మెట్ పల్లి పట్టణంలో ఇటీవల మృతి చెందిన ఆయా కుటుంబాల సభ్యులను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శనివారం పరామర్శించారు. మెట్ పల్లి అనుబంధ గ్రామమైన సింగాపురంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇల్లెందుల రాజు తల్లి ఇటీవల మరణించగా సింగాపురంలో రాజు కుటుంబాన్ని, పట్టణం లోని మెకానిక్ జాకీర్ పోస్ట్ ఫారుక్ ల మాతృమూర్తులు ఇటీవల మృతిచెందగా మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు . ఈ కార్యక్రమంలో మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం, షేక్ మహమ్మద్, జాకీర్, తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి మినీ స్టేడియం లో ద్విశత పేరిణి నృత్యోత్సవ కార్యక్రమం



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి ఫిబ్రవరి 01 :** భరత ముని జయంతి సందర్భంగా మెట్ పల్లి మినీ స్టేడియంలో ఆదివారం నిర్వహించే ద్విశత పేరిణి నృత్యోత్సవం మహా బృంద నాట్యం 200 మంది విద్యార్థులు తో చేయబోయే మహా బృంద నాట్యం కార్యక్రమం మీనాక్షి నృత్య కళా నిలయం ఆధ్వర్యంలో సాయంత్రం 4 గంటలకు కార్యక్రమం జరుగు కార్యక్రమాన్ని స్థల పరిశీలన చేశారు. నిర్వాహకులు శ్రీవాణి మాట్లాడుతూ మెట్ పల్లి లోని స్టేడియంలో ఫిబ్రవరి రెండో తేదీన నిర్వహిస్తున్నట్లు పట్టణ గ్రామీణ ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీనాక్షి నృత్య కళా నిలయం సంస్థ నిర్వాహకులు నాట్య మయూరి టి. శ్రీవాణి ,గుర్రాల గంగాధర్ అందె మారుతి బాపూజీ మహమ్మద్ ఖుతుబ్ పాషా నునుగొండ నరేష్ కుమార్ పరాంకుశం నరసయ్య నాట్యాచారులు బొమ్మిడి నరేష్ తదితరులు పాల్గొన్నారు



# ఆ స్టార్ హీరోకు కూతురిగా, ప్రేయసిగా నటించిన కీర్తి సురేష్

సినీరంగంలో హీరోయిన్ కీర్తి సురేష్ కు మంచి క్రేజ్ ఉందన్న సంగతి తెలిసిందే. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. తెలుగులో మహానటి సినిమాతు ఉత్తమ నటిగా ఏకంగా జాతీయ అవార్డ్ అందుకుంది. ఇటీవలే బేబీ జాన్ సినిమాతో హిందీ సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది. కీర్తి సురేష్ తల్లిదండ్రులు ఇద్దరూ సినీరంగానికి చెందినవారే. ఆమె తండ్రి ప్రముఖ నిర్మాత కాగా.. తల్లి ఒకప్పటి నటి. బాలనటిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన కీర్తి.. మలయాళంలో మూడు సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్టుగా నటించింది. ఆ తర్వాత గీతాంజలి సినిమాతో హీరోయిన్ గా మారింది. తెలుగులో రామ్ పోతినేని సరసన నేను శైలజ సినిమాతో హీరోయిన్ గా పరిచయమైంది. ఆ తర్వాత టాలీవుడ్ ఇండస్ట్రీలో ఆమెకు ఆఫర్స్ క్యూ కట్టాయి. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం టాప్ హీరోయిన్ గా దూసుకుపోతున్న కీర్తి.. చిన్నప్పుడు ఓ స్టార్ హీరోకు కూతురిగా నటించింది.ఆ తర్వాత కొన్నాళ్లకు అతడికే ప్రేయసిగా కనిపించింది. అగ్ర కథానాయికగా బిజీగా ఉన్న సమయంలో ఆ స్టార్ హీరో పిలిచి మరీ తనను అంకుల్ అని పిలవద్దని చెప్పారట. ఇంతకీ ఆ హీరో ఎవరో తెలుసా.. అతడే మలయాళీ నటుడు దిలీప్. 2002లో దిలీప్ హీరోగా నటించిన చిత్రం కుబేరన్. ఇందులో అతడు ముగ్గురు పిల్లల్ని దత్తత తీసుకుంటాడు. అందులో ఒకరు కీర్తి సురేష్. ఆ తర్వాత కొన్నాళ్లకు 2014లో వచ్చిన రింగ్ మాస్టర్ సినిమాలో దిలీప్ ప్రేయసిగా నటించింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ సినిమా గురించి ఆసక్తికర విషయాలను పంచుకుంది. దిలీప్ సరసన హీరోయిన్ గా నటించేందుకు ఎక్కువగా ఆలోచించలేదని.. చిన్నప్పటి నుంచి అతడిని చూస్తూనే ఉన్నానని.. అతడేమి మారలేదని.. ఇప్పటికీ అలాగే ఉన్నాడని తెలిపింది. రింగ్ మాస్టర్ మూవీలో తనే తన గర్ల్ ఫ్రెండ్ అని తెలియగానే పిలిచి మరీ ఓ మాట చెప్పారట. చిన్నప్పుడు అంకుల్ అని పిలిచేదానివి.. ఇప్పుడు అలా పిలవద్దు.. కావాలంటే చేట్ట (అన్నయ్య) అని పిలవమని చెప్పారట. దీంతో సరే చేట్ట అని పిలిచినట్లు గుర్తు చేసుకుంది.



# 59 ఏళ్ల వయసులో మూడో పెళ్లికి సిద్ధమైన స్టార్ హీరో?

బాలీవుడ్ స్టార్ నటుడు ఆమీర్ ఖాన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న లీడింగ్ యాక్టర్లలో టాప్‌లో ఉంటారు. ఆయన్ని ముద్దుగా మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ అని కూడా పిలుస్తుంటారు. లగాన్, గజినీ, పీకే, దంగల్‌తోపాటు ఎన్నో బ్లాక్‌బస్టర్ హిట్స్ అందించి సక్సెస్ రేంజ్‌లో ఉన్న ఈ స్టార్ పర్సనల్ లైఫ్‌లో మాత్రం అంత హ్యాపీగా లేడనే చెప్పాలి. ఇప్పటికే ఇద్దరు భార్యలకు విడాకులు ఇచ్చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆమీర్ వయసు 59 ఏళ్లు. ఈ క్రమంలోనే ఆమీర్ ముచ్చటగా మూడో పెళ్లిక సిద్ధమైనట్లు తెలిసింది. బెంగళూరుకు చెందిన ఓ మహిళతో ఆమీర్ ఖాన్ గత కొంతకాలంగా డేటింగ్‌లో ఉన్నట్లు సోషల్ మీడియాలో తెగ ప్రచారం జరుగుతోంది. ఆమెను ఇటీవలే తన కుటుంబ సభ్యులకు కూడా పరిచయం చేసినట్లు టాక్. వీరి పెళ్లికి కుటుంబ సభ్యులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. అన్నీ కుదిరితే అతి త్వరలోనే ఆమీర్ మూడోసారి పెళ్లి పీటలు ఎక్కనున్నట్లు నటుడి దగ్గరి వ్యక్తి ఒకరు చెప్పినట్లు జాతీయ మీడియాలో కూడా వరుస కథనాలు వస్తున్నాయి. 'ఆమీర్ బెంగళూరుకు చెందిన ఓ మహిళతో డేటింగ్‌లో ఉన్నారు. వారి గోప్యతను గౌరవించి వ్యక్తిగత వివరాలు వెల్లడించలేను. ఆమెను ఆమీర్ తన కుటుంబ సభ్యులందరికీ పరిచయం చేశాడు. ఆ మీటింగ్ చాలా బాగా జరిగింది' అంటూ సరదు వ్యక్తి చెప్పినట్లు మీడియా పేర్కొంది. కాగా, ఆమీర్ ఖాన్‌కు ఇప్పటికే రెండు వివాహాలైన విషయం తెలిసిందే. 1986లో రీనా దత్తాను ఆమీర్ పెళ్లి చేసుకున్నారు. ఈ జంటకు ఇద్దరు పిల్లలు ఐరా ఖాన్, జునైద్ ఖాన్ ఉన్నారు. ఐరాకు ఇటీవలే పెళ్లైంది కూడా. ఇక రీనా దత్తా %-% ఆమీర్ జంట 2002లో విడాకులు తీసుకున్నారు. ఆ తర్వాత 2005లో చిత్ర నిర్మాత అయిన కిరణ్‌రావును వివాహం చేసుకున్నారు. వీరికి ఒక కుమారుడు ఆజాద్ ఉన్నాడు. ఆ పిల్లాడు సరోసగీ ద్వారా జన్మించాడు. అయితే, కిరణ్ రావుతో కూడా ఆమీర్ విడాకులు తీసుకున్నాడు. 15 ఏళ్ల వివాహ బంధానికి 2021లో ముగింపు పలికారు. ఈ క్రమంలోనే మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ 59 ఏళ్ల వయసులో ముచ్చటగా మూడో పెళ్లికి సిద్ధమైనట్లు టాక్ వినిపిస్తోంది.

# ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్ సెట్స్ మీదకి వెళ్లేది అప్పుడే.!

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం ఫుల్ జోష్‌లో ఉన్న విషయం తెలిసిందే. గత ఏడాది దేవర సినిమాతో బ్లాక్ బస్టర్‌ను అందుకున్నాడు తారక్. కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలవడమే కాకుండా వరల్డ్ వైడ్‌గా రూ.500 కోట్ల వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా అనంతరం కన్నడ స్టార్ దర్శకుడు కేజీఎఫ్, సలార్ చిత్రాల ఫేమ్ ప్రశాంత్ నీల్ తో తారక్ సినిమా చేయబోతున్నాడు. ఎన్టీఆర్‌నీల్‌గా రానున్న ఈ సినిమాకు డ్రాగన్ అనే టైటిల్‌ను అనుకుంటున్నారు. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈ చిత్రం షూటింగ్ ఎప్పుడు స్టార్ట్ చేస్తుందా ఎప్పుడు అప్‌డేట్‌లు వస్తాయా అని అభిమానులతో పాటు ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ మూవీ షూటింగ్‌కి సంబంధించి ఒక అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ప్రాజెక్ట్ ఈ నెలలోనే పట్టాలెక్కబోతున్నట్లు తెలుస్తుంది. ఫిబ్రవరి రెండో వారం లేదా మూడో వారంలో షూటింగ్ మొదలు కాబోతున్నట్లు సమాచారం. ఈ మేజర్ షెడ్యూల్‌లో ఎన్టీఆర్‌తో పాటు పలువురు అగ్ర తారాలు షూటింగ్‌లో పాల్గొనబోతున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం తారక్ వార్ 2 సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. ఈ షూటింగ్ అనంతరం నీల్ ప్రాజెక్ట్ మీదా ఫోకస్ చేయనున్నాడు తారక్.



# అర్జున్ కపూర్ 'మేరే హస్బెండ్‌కి బీవీ' ట్రైలర్ రిలీజ్

బాలీవుడ్ నటుడు అర్జున్ కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మేరే హస్బెండ్‌కి బీవీ' రకుల్‌ప్రీత్ సింగ్ భూమి పెడ్నేకర్ కథానాయికలుగా నటిస్తున్నారు. ఈ సినిమాను రకుల్ ప్రీత్ సింగ్ భర్త జాకీ భగ్నానీ నిర్మిస్తున్నాడు. ఫిబ్రవరి 21న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ట్రయాంగిల్ లవ్ స్టోరీగా ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. యూట్యూబ్‌లో అలరిస్తున్న ఈ ట్రైలర్‌ను మీరు చూసేయండి.



# 'తంగలాన్'కి అరుదైన అవకాశం

## అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్లో విక్రమ్ మూవీ

తమిళ స్టార్ నటుడు విక్రమ్, పా. రంజిత్ కాంబోలో వచ్చిన చిత్రం తంగలాన్ కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ (కేజీఎఫ్)లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా వచ్చిన ఈ చిత్రం గత ఏడాది ఇండిపెండెన్స్ కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ అందుకుంది. చాలా రోజుల తర్వాత విక్రమ్ హిట్ దక్కడమే కాకుండా.. బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఈ చిత్రం ప్రస్తుతం ఓటీటీ నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతుంది. అయితే తాజాగా ఈ చిత్రం అరుదైన ఘనతను సాధించింది. తంగలాన్ చిత్రం తాజాగా అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్లో ప్రదర్శితం కాబోతుంది. నెదర్లాండ్స్ వేదికగా జరుగుతున్న రాటర్‌డామ్ అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్లో ఈ సినిమా డైరెక్టర్ కట్ ప్రదర్శితం కాబోతున్నట్లు దర్శకుడు పా.రంజిత్ ఎక్స్ వేదికగా ప్రకటించాడు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com